క్రీడలతో యువతలో మానసిక స్థైర్యం

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి
- డివిజన్‌స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

క్రీడా పోటీలను ప్రారంభించి యువకులతో కలిసి కబడ్డీ ఆడుతున్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి 12 : క్రీడలతో యువతలో మానసిక స్థైర్యం ఏర్పడుతుందని, గెలుపుకోసం పోరాడే తత్వం అలవాటవుతుందని నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి అన్నారు. మిషన్ పరివర్తన్, యువతేజం కార్యక్రమంలో భాగంగా నల్లగొండ సబ్ డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను బుధవారం స్థానిక ఎన్‌జీ కళాశాల మైదానంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ నిత్య జీవితంలో క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. దానివల్ల తొందరపాటుగా కాకుండా ప్రతి విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం కొంత మంది చిన్న చిన్న కారణాలతో మానసిక ధైర్యాన్ని కోల్పోతూ ఆత్మహత్యల దాకా వెళ్తున్నారని, అలా కాకుండా దేనినైనా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ రాజు, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ కరుణాకర్, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐలు రావుల నాగరాజు, సైదాబాబ, శంకర్, సందీప్‌రెడ్డి, విష్ణు, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

మిర్యాలగూడ : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మిషన్ పరివర్తన్ – యువతేజం కార్యక్రమంలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ మైదానంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయాలు వాటంతటవే వస్తాయన్నారు. కార్యక్రమంలో సీఐలు వీరబాబు, నాగార్జున, జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు లోకేశ్, సైదిరెడ్డి, శేఖర్, గోపాల్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఎంఈఓ బాలు, పీఈటీలు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

పీహెచ్‌సీలో మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

గుర్రంపోడు, ఫిబ్రవరి 12: ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సాయంత్రం ఆమె తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ నాగరాణిని ఓపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, కాన్పుల రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని మందులను పరిశీలించారు. వైద్యాధికారి భవానీ చక్రవర్తికి ఫోన్ చేసి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి తాసీల్దార్ మహ్మద్ ఫరీదొద్దీన్, ఆర్ఐ నజీర్ ఉన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన

నల్లగొండ రూరల్ : కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. కలెక్టరేట్‌లోని మోడల్ ఇల్లు బాగుందని, జిల్లా వ్యాప్తంగా ఇలాంటివే నిర్మించాలని సూచించారు. ఆమె వెంట హౌసింగ్ మేనేజర్ రాజ్‌కుమార్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

ఎఫ్‌పీఓను సందర్శించిన విదేశీ శాస్త్రవేత్తలు

ఎఫ్‌పీఓలో విదేశీ శాస్త్రవేత్తలు

కట్టంగూర్, ఫిబ్రవరి12 : మండలంలోని గంగాదేవిగూడెం రైతు ఉత్పత్తిదారుల కంపెనీని బుధవారం దక్షిణ అమెరికా, దక్షిణ ఆఫ్రికా, దక్షిణ ఆసియా దేశాలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు. నిమ్మ స్టోరేజీ యూనిట్, ప్రాసెసింగ్ యూనిట్, సోలార్ డ్రయ్యర్, ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ గురించి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులను ఎఫ్‌పీఓలో విక్రయించి లాభాలు పొందాలని సూచించారు. వారి వెంట నాబార్డ్ డీడీఎం వినయ్‌కుమార్, ఐఆర్‌డీఎస్ రమేశ్, ఎఫ్‌పీఓ సలహాదారులు నంద్యాల నర్సింహారెడ్డి, చైర్మన్ సైదమ్మ, డైరెక్టర్లు అనంతరెడ్డి, ధర్మారెడ్డి సిబ్బంది ఉన్నారు.

ఇతర రాష్ట్రాల కోళ్ల వాహనాలకు అనుమతి లేదు

- సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద నిలిపివేసిన అధికారులు

వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

నందికొండ, ఫిబ్రవరి 12 : బర్డ్ ఫ్లూను రాష్ట్రంలోకి ప్రవేశించకుండా నిరోధించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోళ్లు, కోడిగుడ్ల వాహనాలను తెలంగాణలోకి అనుమతించడం లేదని నాగార్జునసాగర్ పశువైద్యుడు డాక్టర్ కేశవ్ అజ్మీర తెలిపారు. నాగార్జునసాగర్ పైలన్‌కాలనీలోని సరిహద్దు కొత్త వంతెన వద్ద పశుసంవర్ధక శాఖ, పోలీస్, ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. ఆంధ్రా నుంచి మన రాష్ట్రంలోకి వచ్చే అన్ని వాహనాలను క్షుణంగా పరిశీలించిన తర్వాతే అనుమతిస్తున్నారు. కోళ్లు, గుడ్ల వాహనాలను తిప్పి పంపుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను మేరకు సరిహద్దులో చెక్‌పోస్ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు చెప్పారు.

అర్చకుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతి

వినతిపత్రం అందిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12: చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ బ్రాహ్మణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏఓ శ్రీనివాస్‌శర్మకు వినతిపత్రాన్ని అందించారు. మున్ముందు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం నాయకులు లక్ష్మీనారాయణశర్మ, అనంతకృష్ణశర్మ, రబరీనాథ్ శర్మ, సాంబయ్యశర్మ, రామ్మోహన్‌శర్మ, నాగేందర్ శర్మ పాల్గొన్నారు.

అర్చకునిపై దాడికి ఖండన

రామగిరి : చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ధూప, దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహన శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్చకులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అర్చకుల రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రకటన

నా క్లయింట్ **నోముల నిరంజన్**, తండ్రి : అంజయ్య, నివాసం : నేరేడుచర్ల టౌన్ & మండలం, నల్లగొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా! నేను విక్రయ కొనుగోలు చేసినటువంటి ప్లాట్ యొక్క దస్తావేజు నెం. 3670/2018, dated : 21-06-2018, SRO Huzurnagar ద్వారా కొనుగోలు చేసినాను. దానియొక్క ఒరిజినల్ లింక్ విక్రయ జిపిఏ దస్తావేజు నెం. 1961/2018, తేది. 22-03-2018 SRO - Huzurnagar, మా ఇంటి నుండి SBI బ్యాంక్ వద్ద జిరాక్స్‌కు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినవి. కావున ఇట్టి విషయము నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చినాము. సదరు ఆస్తి యొక్క వివరములు ప్లాట్ సర్వే నెం. 255/A, 254, విస్తీర్ణం 300.00 చదరపు గజాలు 250.00 చదరపు మీటర్లు, బ్లాక్ నెం. 11, రాఘవేంద్ర రైస్ మిల్ వెనుక, చింతబండా, నేరేడుచర్ల టౌన్ & మండలం, సూర్యాపేట జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు **ఉత్తరం** : 21.00 బజార్, **దక్షిణం** : మల్లికంటి వంకటరాములు గారి స్థలం, **తూర్పు** : మల్లికంటి లింగయ్య గారి ఇల్లు, **పడమర** : పోకల భిక్షం రెడ్డి గారి ప్లాట్ ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంత్రమునచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇ.నెం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ - 508001. తెలంగాణ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది
★ దుడుకు బక్కమ్మ, W/o. (లేట్) దుడుకు సత్తయ్య, R/o. గ్రా॥ చామలోనిబావి, మం॥ గుర్రంపోడు, జి॥ నల్లగొండ అను నా యొక్క డాక్యుమెంట్ నెం: 87/2007 పోయినది. దొరికినవారు సంప్ర॥ 6302299420.
NT-000000

GOLD FINANCE
★ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

మర్రిగూడ మండల ఓటర్లు 30,847

మర్రిగూడ, ఫిబ్రవరి 12 : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను పోలింగ్ కేంద్రాల వారీగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జీసీ.మునయ్య ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 30,847 మంది ఓటర్లు ఉన్నారన్నారని, వారు ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా 57 పో లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో కేంద్రంలో సుమారు 605 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి : తాసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 12 : ప్రభుత్వ భూములను ఆక్రమణ దారెల నుంచి కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తాసీల్దార్ హరిబాబు అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సర్వే నంబర్ 53, 54లో ఉన్న ఏడు ఎకరాల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతుండడంతో బుధవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని ఆర్ఐ సత్యనారాయణ, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

కురంపల్లి వాసికి డాక్టరేట్

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి12 : కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన సోమ కృష్ణయ్య డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. చరిత్ర విభాగం యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుధారాణి పర్యవేక్షణలో 'ఫామైన్స్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1858-1948' అంశంపై చేసిన పరిశోధనకు యూనివర్సిటీ ఆయనకు పీహెచ్‌డీ అందించింది.

ఆర్థిక సాయం

కట్టంగూర్, ఫిబ్రవరి 12 : మండలంలోని నారెగూడెం గ్రామానికి చెందిన ఆకుల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ బుధవారం ఆయనను పరామర్శించారు. అనంతరం కల్మెర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతల పుల్లయ్య, కట్ట మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు ఊట్కూరి ఏడుకొండలు, మేకల రమేశ్, గుండాల మల్లేశ్, చిట్యాల రాజిరెడ్డి, వెంకటాచారి ఉన్నారు.

మిర్యాలగూడ ఆస్పత్రిలో 20 మోకీలు మార్పిడి ఆపరేషన్లు

- డీసీహెచ్‌ఎస్ మాతృనాయక్

ఆపరేషన్ చేయించుకున్న వారిని పరామర్శిస్తున్న వైద్యులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12: మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో ఏడాది కాలంలో 20 మోకీలు మార్పిడి, 20 తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు డీసీహెచ్‌ఎస్ మాతృనాయక్ తెలిపారు. బుధవారం ఆయన ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు రోజుల్లోనే మూడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి కూడా నివేదిక అందించినట్లు వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడ లేనివిధంగా మిర్యాలగూడలోనే మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. ఆపరేషన్లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాససమరద్, ఆర్థోపెడిక్ డాక్టర్ గంగసాని వెంకటరమణారెడ్డిని ఆయన అభినందించారు.

ఐఐటీ -జేఈఈ మెయిన్స్‌లో ప్రగతి విద్యార్థుల ప్రతిభ

ఎం.శివ

సమీరా

కార్తీక్

రామగిరి, ఫిబ్రవరి 12: ఐఐటీ-జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో నల్లగొండలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాలకు చెందిన టి.కార్తీక్ 96.88, ఎస్‌కే.సమీరా 92.18, ఎం.శివ 92.01, కె.హాసిని 91.79, బి.భవాని 91.57, కె.యశ్వంత్ 91.32, డి.చరణ్ 91.12 పర్సంటేజి సాధించినట్లు పేర్కొంది. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ.నరేందర్‌బాబు, ఎన్.శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేశ్‌రెడ్డి అభినందించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్ అందిస్తున్న సీఐ నవీన్‌కుమార్

మాల్, ఫిబ్రవరి 12 : చింతపల్లి మండలం గొడకొండ్ల పంచాయతీ పరిధిలోని వీటీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను అందించారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీఐ నవీన్‌కుమార్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలి

భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రాములు

రామగిరి, ఫిబ్రవరి 12 : భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ బోర్డును వెంటనే నియమించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ నల్లగొండ జిల్లా విస్తృత స్థాయి సమావేశం బుధవారం దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించారు. బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని, బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సమావేశం కంచి కేశవులు, అద్దంకి నరసింహ, బషీర్, పోలె సత్యనారాయణ, దయానంద్, సైదాచారి, కత్తుల శంకర్ పాల్గొన్నారు.

పొగమంచు కారణంగానే వరిపై అగ్గితెగుళ్లు : ఏఓ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి12 : చలి, పొగ మంచు కారణంగా వరిలో అగ్గితెగులు, మెడవిరుపు తెగుళ్లు సోకి పైరు ఎర్రబారే ప్రమాదం ఉందని ఏఓ ధీరావత్ సైదానాయక్ అన్నారు. మండలంలో సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో వరి పైరు ఎర్రబారుతుందని రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు పైరుకు యూరియా మోతాదును తగ్గించాలని, అగ్గితెగులు నివారణకు ఎకరాకు ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు, అజోస్ట్రోబిన్, మ్యాంగోజిప్‌ను పైరుపై పిచికారీ చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరిడ్ 50 ఎస్పీ 1.5 గ్రాములు, మిరి ఇన్‌సోపియో 0.6 గ్రాములు, లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓలు, రైతులు ఉన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలు

మిర్యాలగూడలో జెండావిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 12 : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం గొల్లగూడలోని విద్యుత్ కార్మిక సంక్షేమ భవన్‌లో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటయ్య జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 ఫిబ్రవరి 12న వీటీపీఎస్ నందు యూనియన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సంఘం ఏ పార్టీతో అనుబంధం లేకుండా ఉద్యోగుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు రాంబాబు, కోటి, కత్తుల శీనయ్య, పీవీ నాయక్, పర్వేజ్, భీమార్జున్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

యూనియన్ జెండావిష్కరణ

త్రిపురారం : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 1104 యూనియన్ జెండాను యూనియన్ మిర్యాలగూడ డివిజన్ అదనపు కార్యదర్శి మోతీలాల్‌నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరి గోలి నరేందర్, మండల ప్రెసిడెంట్ షఫిఖాన్, జిల్లా అదనపు కార్యదర్శి సీతారాములు, నాయకులు గౌస్, రవినాయక్, రషీద్, సోమయ్య, దీప్లానాయక్, రమేశ్, అఖిల్ పాల్గొన్నారు.

చండూరు : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో 1104 యూనియన్ జెండాను మండలాధ్యక్షుడు ఎండీ సజ్జుపాషా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నల్లగొండ డివిజన్ కోశాధికారి ఎండీ షరీఫ్, విద్యుత్ ఉద్యోగులు ఎల్లేషం, ముత్యం రెడ్డి, చంద్రమౌళి, వెంకన్న, గోవర్ధన్, సురేశ్ రెడ్డి, సైదులు, హరిలాల్, పరమేశ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడటౌన్ : స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయ ఆవరణలో 1104 యూనియన్ ప్రెసిడెంట్ ఎండీ షఫిఖాన్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ జి.నరేందర్‌రెడ్డి, నాయకులు సీతారాములు, మోతీలాల్, గౌస్, సురేందర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామ్మూర్తి, కృష్ణ, రిటైర్డ్ ఎంపాయీస్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

జానయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఫిబ్రవరి 12 : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీర్లపాటి జానయ్య సతీమణి కౌసల్య బుధవారం తెల్లవారుజామును గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి ఇంటికి వెళ్లి కౌసల్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ గర్రె శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు సామ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకన్న, దైద పరమేశం, కొండ వినయ్ ఉన్నారు.

ఏపీ లింగోటంలో..

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కనకాల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి వెళ్లి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు యానాల అశోక్‌రెడ్డి, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దుబ్బాక శ్రీధర్, నర్సిరెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

సతీశ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, ఫిబ్రవరి 12 : మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నిమ్మనగోటి సతీశ్ ఇటీవల ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం దవాఖానకు వెళ్లి సతీశ్‌ను పరామర్శించారు. రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

నేషనల్ స్కాలర్‌షిప్‌నకు మోడల్ స్కూల్ విద్యార్థులు

నేషనల్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులు

త్రిపురారం, ఫిబ్రవరి 12 : మండలంలోని కంపసాగర్ మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు మధుశ్రీ, ఐశ్వర్య, కీర్తన, మమత నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులకు అభినందించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం రూ.6వేల స్కాలర్‌షిప్ అందిస్తుందని పేర్కొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

- అఖిలపక్ష నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న చిరుమర్తి యాదయ్య

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని అఖిల పక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రోడ్డు పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని, దుమ్ముతో ప్రజలు, దుకాణాదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు మధ్య డివైడర్, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైనేజీ పనులను చేపట్టాల్సి ఉందన్నారు. రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చిరుమర్తి యాదయ్య, చింతపల్లి బయ్యన్న, వెంపటి శ్రీనివాస్, మేడబోయిన శ్రీనివాస్, లింగాల యాదయ్య, కొప్పు శ్రవణ్, ఐలయ్య, అంజిరెడ్డి, గణేశ్, రామలింగం, వెంకట్ పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

చండూరు, ఫిబ్రవరి 12: లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు, స్కేల్స్ పంపిణీ చేశారు. బంగారిగడ్డ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు క్రీడా సామగ్రిని పీఎంజేఫ్ మదన్‌మోహన్ రేపాల అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట రీజియన్ 4ఆర్‌సీ గూడపూరి వెంకటేశ్వరరావు, రీజియన్ చైర్‌పర్సన్ గడ్డం ప్రదీప్‌కుమార్, క్లబ్ చండూరు ప్రెసిడెంట్ సంగు జానయ్య, కార్యదర్శి లతీఫ్‌పాషా, ట్రెజరర్ వెంకట్‌రెడ్డి, సభ్యులు లవకుమార్, నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్, జగదీశ్, ప్రధానోపాధ్యాయులు వాసంతి, రామలింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బర్డ్ ఫ్లూ రాకుండా జాగ్రత్తలు పాటించాలి

- పశు వైద్యాధికారి దుర్గా రమాదేవి

కోళ్లఫామ్ యజమానికి సలహాలిస్తున్న రమాదేవి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 12 : ఇతర రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్ళు మృత్యువాత పడుతున్నాయని, పౌల్ట్రీ యజమానులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి నాయిని దుర్గా రమాదేవి సూచించారు. బుధవారం మండలంలోని అవంతీపురం, బుబ్బారెడ్డిగూడెం, రాయినిపాలెం గ్రామాల్లో కోళ్లఫారాల వద్దకు వెళ్లి వాటి యజమానులతో మాట్లాడారు. బర్డ్ ఫ్లూ వలస పక్షుల వల్ల వస్తుందని, వైరస్ సోకి మృతి చెందిన కోళ్లను పూడ్చి పెట్టాలని సూచించారు. వైరస్ 100 డిగ్రీల సెల్సియస్ వద్ద చనిపోతుందని, పూర్తిగా ఉడకబెట్టిన గుడ్లు, మాంసం తినడంవల్ల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

ఉపాధ్యాయులతో విద్యార్థులు

దామెర పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

మర్రిగూడ(నాంపల్లి), ఫిబ్రవరి 12 : నాంపల్లి మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, మహేశ్, రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి పాల్గొన్నారు.